ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 15.10.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచంలో టెలికాం సంబంధిత సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో మన దేశంలోనే మొట్టమొదటి సారిగా నిర్వహించిన అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్- ప్రపంచ టెలికమ్యూనికేషన్ ప్రామాణిక అసెంబ్లీ WTSA సమావేశాన్ని ప్రారంభించారు.

2. తెలంగాణలో వికారాబాద్ జిల్లా పుడూరు మండలం దామగుండంలో భారత నౌకాదళం రాడార్ కేంద్రానికి రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మరికాసేపట్లో శంకుస్థాపన చేయనున్నారు.

3. మహారాష్ట్ర, జార్ఖండ్ శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ను ఈరోజు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించనుంది.

4. కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకాశ్మీర్ లో నూతన ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నాయకుడు ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

PM - ITU WTSA IMC:

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో భారత మండపం నిర్వహిస్తున్న 2024 అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్- ప్రపంచ టెలికమ్యూనికేషన్ ప్రామాణిక అసెంబ్లీ WTSA సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా.. 8వ విడత భారత మొబైల్ కాంగ్రెస్ 2024ను కూడా మోదీ ప్రారంభించారు. అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ పని ప్రామాణికతకు, ఐక్యరాజ్య సమితి డిజిటల్ టెక్నాలజీస్ ఏజెన్సీకి WTSA పాలక మహా సభగా ఉండగా.. దీనిని ప్రతి నాలుగేళ్లకొకసారి నిర్వహిస్తారు. ఈ మహాసభను భారత్, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూభారత్ లో 120 కోట్ల మంది మొబైల్ ఫోన్ వినియోగదారులు 95 కోట్ల ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారని, ప్రపంచ రియల్ టైం డిజిటల్ లావాదేవీలు 40శాతం భారత్ లోనే జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా భారతీయ డిజిటల్ విజన్ ను కూడా ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తవించారు. WTSA ప్రపంచ ప్రామాణిక దిశగా పనిచేయగా భారతీయ మొబైల్ కాంగ్రెస్ సేవా రంగంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో 190 దేశాలకు చెందిన 3వేల మంది పారిశ్రామిక వేత్తలు, పాలసీ మేకర్స్, టెక్ కంపెనీల నిపుణులు పాల్గొంటారు. 6జీ, కృత్రిమ మేధ, ఐవోటీ, బిగ్ డేటా, సైబర్ సెక్యూరిటీ వంటి తర్వాతి తరం క్లిష్టమైన సాంకేతిక తల భవిష్యత్తు ప్రామాణికలను నిర్ణయించేందుకు దేశాల మధ్య చర్చలు జరిపేందుకు WTSA 2024 వేదికగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం భారత్ లో నిర్వహించడంతో.. ప్రపంచ టెలికాం ఎజెండాను తీర్చిదిద్దడంలో భారత్ కీలక పాత్ర పోషించేందుకు అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా మేథోపరమైన ఆస్తి హక్కులు, ప్రామాణిక నిత్యవసర పేటెంట్ హక్కులను అభివృద్ధి చేసేందుకు భారతీయ అంకుర పరిశ్రమలకు, పరిశోధన సంస్థలు కీలకమైన సాంకేతిక పరిజ్ఞానం పొందనున్నాయి.

NSD

దామగుండం

తెలంగాణలోని వికారాబాద్ జిల్లా పుడూరు మండలం  దామగుండంలో భారత నౌకాదళం రాడార్ కేంద్రా నికి ఈరోజు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో  రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, నియోజకవర్గం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో నేవి రాడార్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ బీర్ సింగ్ లు  తదితరులు పాల్గొంటారు.  దామగుండంలో 1174 హెక్టార్ల అటవీ భూములను నావికాదళానికి రాష్ట్రప్రభుత్వం బదిలీ చేసింది.

STRINGER

PRESIDENT – VISIT:

భారత్, అల్జీరియా మధ్య లోతైన ఆర్థిక సహాకరం అవసరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అల్జీరియా రాజధాని అల్జీర్స్ లో భారత్-అల్జీరియా ఆర్థిక ఫోరంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సహకారం విషయంలో నూతన తరంలోకి ప్రవేశించడానికి కొత్త ఉత్సాహం అవసరం అని అన్నారు. అల్జీరియా, మారిటానియా మలావీ దేశాల పర్యటనలో భాగంగా ద్రౌపది ముర్ము అల్జీర్స్ లో ఉన్నారు. భారత్-అల్జీరియా ఆర్థిక ఫోరంను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ.. అల్జీరియా నాయకత్వంతో జరిపిన అనేక చర్చల్లో పెట్టుబడి అవకాశాలను మెరుగుపర్చేందుకు పురోగతిని సాధించేందుకు అల్జీరియా కట్టుబడి ఉందని అన్నారు. మేకిన్ ఇండియా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అల్జీరియన్ కంపెనీలను రాష్ట్రపతి ఆహ్వానించారు. ఈరోజు ద్రౌపది ముర్ము అనేక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాష్ట్రపతి ఆయన ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పించనున్నారు. ఇలా ఉండగా రాష్ట్రపతి మారిటానియా, మాలావీల్లో కూడా పర్యటిస్తారు. రేపు మారిటానియాకు బయల్దేరి వెళ్తారు. చివరి విడతగా 17 నుంచి 19 తేదీ వరకు మలావీని సందర్శిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ఆదేశాల అగ్రనాయకత్వంతో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. వాణిజ్య, పరిశ్రమల ప్రముఖులతో సంభాషిస్తారు.

NSD

PM - ABDUL KALAM:

ఈరోజు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల కలాం జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. అబ్దుల్ కలాం గారి దార్శనీయత, దేశం వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు దోహదపడతాయని సోషల్ మీడియా పోస్టులో మోదీ పేర్కొన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా యూఎన్ఓ ఈరోజు అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా పాటిస్తోంది. ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి.

NSD

JAISHANKAR SCO:

షాంఘై సహకార సంస్థ SCO సదస్సులో పాల్గొనేందుకు భారత విదేశాంగ మంత్రి జై శంకర్ ఈరోజు ఇస్లామాబాద్ కు బయల్దేరి వెళ్తారు. పాకిస్థాన్ లో తన పర్యటన బహుళ పక్ష కార్యక్రమం కోసమని, పాకిస్థాన్ తో ద్వైపాక్షిక చర్చలు జరిపేది లేదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ లో 9 సంవత్సరాల తర్వాత భారత విదేశాంగ మంత్రి పర్యటించడం ఇదే మొదటిసారి. షాంఘై సహకార సంస్థ అనేది శాశ్వత అంతర్ ప్రభుత్వ అంతర్జాతీయ సంస్థగా ఉంది. ఈ సంస్థలో భారత్, ఇరాన్, కజికిస్థాన్, చైనా, కిరిగిజ్ రిపబ్లిక్, పాకిస్థాన్, రష్యా, తజికిస్థాన్, ఉజ్బేకిస్థాన్ లు సభ్య దేశాలుగా ఉన్నాయి. ఈ సభ్య దేశాల మధ్య రాజకీయ, వాణిజ్య, ఆర్థిక, పరిశోధన, టెక్నాలజీ, సంస్కృతి రంగాలలో సమర్థవంతమైన సహకారం ప్రోత్సహించేందుకు పరస్పర విశ్వాసాన్ని పటిష్టం చేయడంపై SCO దృష్టి పెడుతుంది.

NSD

Election Commission of India:

మహారాష్ట్ర, జార్ఖండ్ శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ను ఈరోజు ఎన్నికల సంఘం ప్రకటించనుంది. న్యూఢిల్లీలోని ఈ మధ్యాహ్నం 3.30 నిమిషాలకు కమిషన్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో తేదీలను వెల్లడించనుంది. మహారాష్ట్ర శాసన సభ పరిధికాలం వచ్చే నెల 26 వ తేదీకి ముగుస్తుండగా.. జార్ఖండ్ శాసనసభ పరిధి కాలం వచ్చే ఏడాది జనవరి 5న ముగిస్తుంది.

NSD

INDIA-AUSTRALIA

కొత్త ఢిల్లీలో భారత్ – ఆస్ట్రేలియా 4 విడత 2 + 2 కార్యదర్శి సంప్రదింపులు జరిగాయి. భారత ప్రతినిధి బృందానికి రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ అరమనే, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నాయకత్వం వహించగా.. ఆస్ట్రేలియా ప్రతినిధి బృందానికి ఆదేశ రక్షణ శాఖ కార్యదర్శి గ్రెగ్ మోరియార్టీ, విదేశీ వ్యవహారాల కార్యదర్శి జాన్ ఆడమ్స్ నాయకత్వం వహించారు. ఈ సమావేశంలో పరస్పర ఆసక్తిగల రాజకీయ, వ్యూహాత్మక, భద్రత, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. పరస్పర లక్ష్యాలుగా ఉన్న శాంతి, సుస్థిరత, భారత పసిఫిక్ ప్రాంతాల్లో పురోగతి, భారత-ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు.

NSD

JAMMU KASHMIR:

కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకాశ్మీర్ లో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నాయకుడు ఒమర్ అబ్దుల్లాను లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆహ్వానించారు. జమ్మూకాశ్మీర్ లో రాష్ట్రపతి పాలన నిన్న కేంద్రం ఎత్తివేసిన విషయం తెలిసిందే. ప్రమాణ స్వీకారోత్సవ తేదీలు సమయానికి సంబంధించిన లేఖను లెఫ్టినెంట్ గవర్నర్ అబ్దుల్లాకు అందజేశారు.

NSD

VP – ASSAM

ఉపరాష్ట్రపతి జగదీప్ దన్ ఖర్ అస్సాం, మేఘాలయాలో రేపటి నుంచి రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ మేరకు రేపు బయల్దేరి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో దన్ ఖర్ ముఖ్య అతిథిగా హాజరై.. మేఘాలయా షిలాంగ్ లోని మేఘాలయా స్కిల్ ఇన్నోవేషన్ హబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం షిలాంగ్ లోని ఐటీ పార్కు, రాజ్ భవన్ ను సందర్శించి.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సీనియర్ అధికారులతో సమావేశం అవుతారు.

NSD

DG-COAST GUARD

భారతీయ కోస్ట్ గార్డ్ 26వ డైరెక్టర్ జనరల్ గా పరమేశ్ శివమణి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజీ నుంచి ఈయన పట్టభద్రులయ్యారు. పరమేశ్ అత్యున్నత సేవలకు 2014లో తత్రక్ షక్ మెడల్ ను 2019లో రాష్ట్రపతి తత్రక్ షక్ మెడల్ ను అందుకున్నారు.

NSD

MAHA-WEATHER:

రానున్న రెండు రోజుల్లో మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పాల్ఘడ్, థానే, ముంబై, రత్నగిరి, సింధు దుర్గ, పుణే, సతారా, మరఠ్వాడాలోని కొన్ని ప్రాంతాల్లో ఓ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇలా ఉండగా.. సంగ్లీ, సోలాపూర్ లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని తెలిపింది.

NSD

15.10.2024

ECI - POLL SCHEDULE

Election Commission of India (ECI) will announce the schedule for the Maharashtra and Jharkhand Assembly polls today. The Commission will hold a press conference at 3:30 PM in New Delhi to declare the schedule. The term of Maharashtra assembly is set to end on 26th of next month while the term of the Jharkhand assembly will end on 5th of January next year.

DIWAKER/ 0916 hrs

15.10.2024

MAHA-WEATHER

India Meteorological Department (IMD) has issued a yellow alert for several regions in Maharashtra as thunderstorms accompanied by lightning and varying rainfall are expected during the next two days. The alert indicates that residents in the Palghar, Thane, Mumbai, Ratnagiri, Sindhudurga, Ahilya Nagar, Pune, Satara and

some of Marathwada regions should prepare for thunderstorms with light to moderate rainfall and gusty winds reaching speeds of 30 to 40 kilometres per hour.

In addition, the IMD warns that Sangli and Solapur will likely experience thunderstorms with lightning and heavy rainfall. This could lead to potential disruptions and flash floods in low-lying areas.

BHAVANA GOKHALE/MUMBAI/MAIL/0725

Election Commission of India (ECI) will announce the schedule for the Maharashtra and Jharkhand Assembly polls today. The Commission will hold a press conference at 3:30 PM in New Delhi to declare the schedule. The term of Maharashtra assembly is set to end on 26th of next month while the term of the Jharkhand assembly will end on 5th of January next year.

GAURAV DP-II

15.10.2024

IAC INAUGURATION

The 75th International Astronautical Congress (IAC) opened at the MiCo Convention Center in Milan, Italy. The event has drawn more than 10,000 space experts, scholars, entrepreneurs, and professionals from around the world. Italian President Sergio Mattarella attended the opening ceremony.

This year's congress, themed "Responsible Space for Sustainability," focuses on promoting the sustainable development of space technologies globally, ensuring that future space exploration and utilization strike a balance between scientific advancement and environmental protection.

Throughout the week, over 200 technical sessions will be held, covering a wide range of topics, including the sustainable exploration of the Moon and Mars, space-based Earth observation for climate change, the role of private companies in space development, and applications of artificial intelligence.

ANKIT/IANS/1041 HRS

15.10.2024

PM - ABDUL KALAM

Prime Minister Narendra Modi has paid tribute to the former President, Dr A P J Abdul Kalam, on his birth anniversary today. In a social media post, Mr Modi said that the former President's thought and vision will help the country achieve the goal of Viksit Bharat.
SAKLEN/1044 HRS

GAURAV DP-I
15.10.2024

DAY PM - ITU WTSA IMC
Prime Minister Narendra Modi today inaugurated the International Telecommunication Union (ITU) - World Telecommunication Standardization Assembly (WTSA) 2024 at Bharat Mandapam in New Delhi. The WTSA is the governing conference for the standardization work of the International Telecommunication Union, a United Nations agency for digital technologies, organized every four years. This is the first time that the ITU-WTSA is being hosted in India and the Asia-Pacific region. The World Telecommunication Standardization Assembly is a pivotal global event that will bring together more than three thousand industry leaders, policymakers, and tech experts from over 190 countries, representing telecom, digital, and ICT sectors. It will provide a platform for countries to discuss and decide the future standards of next-generation critical technologies such as 6G, Artificial Intelligence, Internet of Things, Big Data, cybersecurity, and others. Hosting this event in India will provide the country an opportunity to play a key role in shaping the global telecom agenda and set the course for future technologies. Indian startups and research institutions are set to gain critical insights into developing Intellectual Property Rights and Standard Essential Patents.
On the occasion, the Prime Minister will also inaugurate the 8th edition of India Mobile Congress 2024 during the program. The India Mobile Congress is showcasing India's innovation ecosystem, where leading telecom companies and innovators will highlight advancements in quantum technology and the circular economy, along with a spotlight on 6G, 5G use cases, cloud and edge computing, semiconductors, cybersecurity, green tech, satellite communication, and electronics manufacturing. It is featuring over 400 exhibitors, about 900 startups, and participation from over 120 countries.
<><><><>ANUPAM/PHONE/1048 HRS
ANKIT DP-I

15.10.2024

INDIA-AUSTRALIA

The fourth India-Australia 2+2 Secretary-level consultations were held in New Delhi. According to the External Affairs Ministry, the Indian delegation was led by Defence Secretary Giridhar Aramane and Foreign Secretary Vikram Misri. The Australian side was led by Secretary of Department of Defence Greg Moriarty and Secretary of Department of Foreign Affairs and Trade Jan Adams.

The Ministry said, discussions covered a wide range of issues such as political, strategic, defence and security, and regional and global issues of mutual interest. Both sides reiterated their commitment for achieving their shared objective of peace, stability and progress in the Indo-Pacific region and advancing the India-Australia Comprehensive Strategic Partnership.

<><><> Bhupendra/1056

GAURAV DP-I

15.10.2024

VP - ASSAM

Vice President Jagdeep Dhankhar will be on a two-day visit to Guwahati in Assam and Shillong in Meghalaya starting tomorrow. During his visit, Mr. Dhankhar will preside as the Chief Guest and lay the foundation stone of the Meghalaya Skill and Innovation Hub at Mawdiangdiang in Shillong. He will also visit the IT Park and Raj Bhavan in Shillong, and meet with the Chief Minister and other senior officials.

<><>DIPENDRA/1127 HRS

GAURAV DP-I

15.10.2024

DG-COAST GUARD

Paramesh Sivamani today assumed charge as the 26th Director General of the Indian Coast Guard. Mr. Sivamani is specialized in navigation and direction, and his sea commands include all major vessels of the Indian Coast Guard. He is an alumnus of the National Defence College, New Delhi, and the Defence Services Staff College, Wellington. He was conferred with the Tatrakshak Medal in 2014 and the President's Tatrakshak Medal in 2019 for his illustrious service. He was also awarded the Director

General Coast Guard Commendation in 2012.
<><><> Bhupendra/1116 HRS